VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704401

పంచుటి 24 పంచిక 7 | విజయవాడ 12-4-74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పోస్టు చేసినకార్డు, జీవితకాలంలేటు!

కాలిఫోర్నియా, ఏప్రిల్ 11

ఒక పోస్టుకార్డు 100 కిలోమీటర్ల దూరాన్ని పెల్లగా 31 సంవత్సరాలు ప్రయాణించిన పిదప నేడిక్కడ తెలిసి వచ్చింది.

మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు 1943 ఆగస్టు 12 న కేవిన్ క్యూట్జ్ పట్టణంలోని ఒక అబ్బాయి ఆ కార్డును పోస్టుచేశాడు. సాగర్ పట్టణంలోని ఒక వాణిజ్యసంస్థకు ఆ ఉత్తరం ఈ రోజే అందింది.

ఇదీ లోకం

"మీరూ వున్నారు ఇన్నాళ్ళ నుంచీ ఈ వూరికి నాయకులుగా; ఒక్కటయింటే స్థలమైనా సంపాదించారూ ?"

ఢిల్లీలో నివేశన స్థలాల కేటాయింపుపై చర్చకు డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కోలనీ కటక్ సొసైటీ కేటాయించిన నివేశన స్థలాలపై లాంఛనప్రాయంగా చర్చకు అవకాశం కలగచేయ్యవలసిందిగా నేడు లోకసభలో వలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు. హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఆర్. యస్. మిర్దా యిదే సమస్యపై ప్రకటన చేసిన సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు పై డిమాండ్ చేశారు.

కాము లోగడ యిదే సమస్యపై వేసిన ప్రశ్నలకు మంత్రి ప్రకటనలో ఏ విధమైన వివరణలు లేవని శ్రీయుతులు జ్యోతిర్మయి బాసు (మా), ఇంద్రజిత్‌గుప్తా (కమ్యూనిస్టు), మధులిమాయే, సమర్ గుహ తెలిపారు.

ఈ సమస్య సుప్రీంకోర్టు యెదుట వున్న దృష్ట్యా, కాము వాస్తవ పరిస్థితులను మాత్రమే వివరించగలనని మిర్దా చెప్పారు.

లోక్‌సభనుండి ప్రతిపక్షాల వాకౌట్

పుదుచ్చేరిపై రాష్ట్రపతి ఉత్తర్వు సమర్పణకు నిరసనగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

పుదుచ్చేరిపై రాష్ట్రపతి ఉత్తర్వును లోకసభ ముందుంచడానికి స్పీకర్ అనుమతించినందుకు నిరసనగా నేడు ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

రాష్ట్రపతి ఉత్తర్వును ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభముందుంచారు.

అనంతరం, సిండికేట్ సోషలిస్టుపార్టీలు దీనికి తీవ్ర విరసన తెలుపుతూ వాకౌట్ చేశాయి.

అధ్యక్షవ్యవస్థలో ఎన్నికైన అర్థికమంత్రి శ్రీ దాదన్ సమర్పించాడు, కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి పుదుచ్చేరికి రు. 6 కోట్ల వ్యయం కేటాయిస్తూ మార్చి 29 న రాష్ట్రపతిచేసిన ఉత్తర్వును సభకు సమర్పించడం "తప్పు విరుద్ధ"మనీ, రాజ్యాంగ విరుద్ధమనీ ఒక సభ్యుడు అన్నాడు.

పార్లమెంటరీవ్యవహార సంహాసంపంలో ఈ విషయం తప్పనిసరిగా స్పీకర్ చెప్పారు. ఉన్న కార్యక్రమాన్ని నిలుపుదల చేయవలసిందిగా అందుచేత అధ్రాప్తిచేయ పన్‌బిల్లును సమర్పించి దాన్ని క్రమబద్ధం చేయాలి. ఈ విషయంలో అభ్యంతరాలుండ కూడదు అని చెప్పారు.

ఉత్తర్వుకూ బిలుకూ తేడా వుందని మధులిమాయే (సోష) అన్నారు. ఈ ఉత్తర్వు రాజ్యాంగాన్ని, పద్ధతులనూ ఉల్లంఘిస్తున్నదో లేదో స్పీకర్ నిర్ణయించాలి అని వాదించాడు.

అలా నిర్ణయించడంలో స్పీకర్ నిన్న హాయుత్తే ఆ ఉత్తర్వు తప్పనిసరైనదా కాదా అన్న విషయం పరిశీలించడానికి సభకు అవకాశమిస్తానన్నారు. ఈ ఉత్తర్వు పట్ల విజ్ఞత స్వభావాన్ని తొలగించే విషయం సూచిస్తూ న్యాయశాఖమంత్రి ప్రకటనచేయక పోవటంపట్ల ఆయన విచారం తెలిపారు.

"రాష్ట్రపతి ఉత్తర్వును మీరు ఆక్షేపిస్తున్నారు. దాన్ని సభముందుంచండి. సభ్యులేం తప్పిస్తారు, అని స్పీకర్ ప్రశ్నించారు.

ఈ అంశంపై తప్పనిసరి కోర్టు తీర్పుకరణ

(మిగతా 3 వ పేజీలో)

చిలీ ప్రజలు విజయం సాధించి తీరుతారు

హైదరాబాద్ సన్మానసభలో శ్రీమతి అలెండి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 11

మహత్తరమైన చిరస్మరణీయ పోరాట పరంపరా నడిచినగల చిలీ ప్రజలు పాపిష్టి సైనిక ముఠాపై విజయం సాధించగలరనడంలో ఎటువంటి అనుమానం లేదని నేడిక్కడ జరిగిన పౌర సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీమతి హార్టెన్సియా అలెండీ అన్నారు.

శ్రీమతి అలెండి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు.

చిలీకోసం మొత్తం ప్రపంచానికి 1973 సెప్టెంబర్ 11 న తెలిసి వచ్చిపోలేని రోజు. ప్రజల ఓటుతో ఎన్నికైన, ప్రజాధిపత్యం చూపగొన్న బహుశా సార్థి ప్రజాస్వామ్యం అంతమయింది. తప్పదన్న, రాజ్యాంగబద్ధ పద్ధ

(మిగతా 3 వ పేజీలో)

కార్మిక నాయకులతో రైల్వేమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులతో రైల్వే మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా రేపు చర్చలను ప్రారంభిస్తాడు.

కార్మిక మంత్రి శ్రీ రామనాథరెడ్డి యీ రోజు ఎన్నికలుచేసిన రైల్వే కార్మిక సంఘాల సమావేశంలో యీ విషయాన్ని తెలియ చేయడం జరిగింది.

చర్చల ద్వారా వివిధ్యాలాన్ని సాధించేందుకు అన్ని పక్షాలు సహకరించగలవని ఆశాభావాన్ని వ్యక్తం అనంతరం శ్రీ రామనారెడ్డి వ్యక్తం చేశారు.

ఉప్పల్లో వార్తాన్న యూనియన్లలో అరిడియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్: ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్, నార్తర్న్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ వగైరాలున్నాయి.

లోక్‌సభలో యువకుని నిర్బంధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

లోకసభ ప్రేక్షకుల గ్యాలరీలోకి బలవంతంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన పాయుమత్తైన బీహార్ యువకుడిని లోకసభ భద్రతా సిబ్బంది నేడు నిర్బంధించింది.

"జయప్రకాశ్ జిందాబాద్" అంటూ ప్రేక్షకుల గ్యాలరీలోకి ప్రవేశించిన యీ యువకుని జేబులోనుండి రెండు పిస్టళ్ళను, ప్రేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

భద్రతా సిబ్బంది నిర్బంధించిన తర్వాత యువకుడు తనపై కారం కొట్టారని ఆరోపించాడు. అయితే అతనికి స్వల్ప గాయం మాత్రమే తగిలింది.

2) సంవత్సరాల రతన్‌చంద్ గుప్తాఅనే యువకుడు ప్రేక్షకుల గ్యాలరీలో ప్రవేశించేందుకు పదునొకటో నిర్బంధించాడు. అయితే అతనివాయితీ ప్రకారం అందరినీ తనిఖీ చేస్తుండగా వదనునుండి బయటకొచ్చి ప్రేక్షకుల గ్యాలరీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు.

నిర్బంధించి ప్రోసుకుని ముందుకు పోయిన వెంటనే అతన్ని నిర్బంధించడం జరిగింది.

పదవ అనంతరం ప్రేక్షకుల గ్యాలరీని మూసివేశారు.

నెల రోజుల శిక్ష

ఈ పదవపై తీవ్ర ఉద్రిక్త వాతావరణంలో 30 నిముషాలపాటు జరిగిన చర్చ అనంతరం శ్రీ రతన్‌చంద్‌కు నెలరోజుల కఠిన కారాగార శిక్షను విధిస్తూ లోకసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పదార్థం జరిగినపుడు శ్రీ రతన్ చంద్ సుప్రీంకోర్టు కన్టెంప్ట్‌కి పంపించాలనే ప్రతిపక్షాల డిమాండ్‌ను సభ తిరస్కరించింది.

శిక్షలోక్ష విధించాలనే తీర్మానాన్ని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రఘురామయ్య ప్రవేశపెట్టగా వెంటనే తీవ్ర వాదోపవాదాలు రెండు పక్షాల సభ్యులమధ్య జరిగాయి.

మంగళవారంనాడు ఢిల్లీలో త్రైపాక్షిక చర్చల అనంతరం ఒప్పందంపై సంతకాలు చేస్తున్న బంగ్లా, భారత్, పాక్ విదేశాంగ మంత్రులు దా॥ కమల్ హొస్సేన్, స్వరణ్‌సింగ్, అజీజ్ అహ్మద్‌లు (ఎడమ నుండి).

ఫలప్రదమైన ఢిల్లీ చర్చలు

ఢాకా తిరిగి వెళుతూ ముజిబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్రధాని శ్రీమతి గాంధీతో ద్విపక్ష, అంతర్జాతీయ వ్యవహారాలపై ఫలప్రదమైన చర్చలు జరిపానని బంగ్లా ప్రధాని ముజిబ్ నేడు ఢాకా వెళ్ళేముందు చెప్పారు.

విమానాశ్రయంలో పత్రికలవారితో ఆయన మాట్లాడారు. అయితే శ్రీమతి గాంధీతో జరిపిన చర్చల వివరాలు వెల్లడించలేదు.

ముజిబ్‌ను మీట్కోలివ్వేందుకు శ్రీమతి గాంధీ మంత్రివర్గ సభ్యులు, ఢిల్లీ మేయర్ కేదార్‌నాథ్ సహానీ, ఇక్కడి రాయబార కార్యాలయాల్లోని అధికారులు, బంగ్లా హైకమిషన్ సిబ్బంది వచ్చారు.

ప్రధాని నివాసంలో పాల్గొన్న బంగ్లా విదేశాంగమంత్రి కమాల్ హొస్సేన్ ఆయన వెంట ఢాకా వెళ్ళారు.

ఢిల్లీలో ముగిసిన ఆరు గంటలపాటు జరిగిన చర్చలు ఫలప్రదమైనవని ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ప్రకటించారు.

ఆరు క్షణాలు అన్ని అంశాలపైనా చర్చించామనీ, మేము పొందిన దేశాలవారం. ఎన్నో ద్విపక్ష సమస్యలున్నాయి. ఆనవరం అభివృద్ధిపై ప్రధాన ప్రధానాలుంటే చాలా విషయాలు చర్చకొచ్చాయి" అన్నారు

రానున్న రెండు నెలల్లో బంగ్లా - పాక్ మధ్య ద్విపక్ష చర్చలు జరగవచ్చు అని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి కమాల్‌హొస్సేన్ విలేకరులకు చెప్పారు.

బ్రిటన్ హర్షం

త్రైపాక్షిక ఒప్పందంపట్ల లండన్‌లోని బ్రిటిష్ విదేశాంగశాఖ, కామన్‌వెల్త్ శాఖ నిన్న హర్షం ప్రకటించాయి.

రాయలసీమకు హక్కుదారులు : విజయ మల్లేశ్వరి రిలీజ్స్ : నార్త్ ఇండియాకు హక్కుదారులు : డి. పి. బాకర్ & కంపెనీ (ఢిల్లీ)

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 12 శుక్రవారం

ఢిల్లీ ఒప్పందం

1972 లో సిమ్లా సమావేశంతో భారత్ - పాక్ దేశాలమధ్య ప్రారంభమైన పరస్పర అవగాహన, శాంతి, సామరస్యతాసాధనాక్రమం మొన్నటి ఢిల్లీ త్రైపాక్షిక ఒప్పందంతో ఒక కొత్తదశకు చేరాయనేది నిర్వివాదం. 1971 విషాద ఘటనల నుండి, తలెత్తిన మానవతా సమస్యల తుది పరిష్కారం యీ ఒప్పందంతో సాధించినట్లుగానే భావించవచ్చు.

సిమ్లా సమావేశానంతరం భారత్-పాక్ దేశాలమధ్య, భారత్-బంగ్లాదేశ్ లమధ్య ద్విపక్ష సంప్రదింపులు ఫలప్రదంగానే సాగినా, బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ గుర్తించ నిరాకరించినందున మూడు దేశాలకు ఉమ్మడిగా సంబంధించిన సమస్యల తుది పరిష్కారం నేటివరకు వాయిదా పడుతూవచ్చింది. ఉపఖండంలో ఉద్రిక్తత తగ్గినా, మామూలుసంబంధాల పునరుద్ధరణ లేదా సామరస్యతను సాధించటం అసాధ్యమయింది. అయితే 1973 ఆగస్టులో ఢిల్లీ ఒప్పందంతో దాదాపు మూడులక్షల మంది వ్యక్తులను వారివారి దేశాలకు తరలించటం, ఉపఖండంలో సాధారణ పరిస్థితిపర్వడేందుకు దోహదంచేసింది. 1974 ఫిబ్రవరిలో ఇస్లాం మహాసభ సందర్భంగా బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ గుర్తించడంతో త్రైపాక్షిక సమావేశం జరిగేందుకు ఇప్పటివరకు ఉన్న అవరోధాలు తొలగిపోయాయి.

ఢిల్లీ త్రైపాక్షిక సమావేశం నాటికే మూడు దేశాలమధ్య యుద్ధ ఖైదీలు, పౌరులు తరలింపు ప్రారంభించబడినా, రెండు ప్రధాన సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. ఒకటి బంగ్లాదేశ్ లో వర్ణించ సాధ్యంకాని ఘోర దురాగతాలు సాగించిన 195 మంది పాకిస్తాన్ యుద్ధఖైదీలపై విచారణ జరపాలనే బంగ్లాదేశ్ న్యాయబద్ధ కోరిక. రెండవది పాకిస్తాన్ వెళ్ళేందుకు సిద్ధపడి బంగ్లాదేశ్ లో నేటికీ ఉండిపోయిన దాదాపు నాలుగు లక్షలమంది బెంగాలీ యేతరుల సమస్య. ఇప్పుడు ఢిల్లీ ఒప్పందాన్ని అనుసరించి, 195 మంది యుద్ధ ఖైదీలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం క్షమదానం ప్రకటించింది. వీరిని మిగిలిన యుద్ధ ఖైదీలతోపాటు ఆ క్రమంలో స్వదేశానికి తరలించటం జరుగుతుంది. బంగ్లాదేశ్ లో వీరు చేసిన నేరాలను పాక్ ప్రభుత్వం ఖండించి, గాఢ విచారాన్ని ప్రకటించినందున, గతాన్ని మర్చిపోయి, నూతన సంబంధాలు ప్రారంభించాలనే వాంఛ ఎల్లెడలా వ్యక్తం కావటంతో 195 మంది యుద్ధ ఖైదీలకు క్షమాదానం ప్రకటించటం అజీజ్ అహమద్ చెప్పినట్టుగా ముజిబుర్ రెహమాన్ ప్రదర్శించిన దూరదృష్టి, విజ్ఞతకే యీ గౌరవం దక్కుతుంది. బంగ్లాదేశ్ లో ఉన్న బెంగాలీయేతరులను వారు ఎంత మందైనా సంఖ్యతో నిమిత్తం లేకుండా స్వీకరించేందుకు పాక్ ప్రభుత్వం అంగీకరించింది. ఒకవేళ ఎవరి విషయంలోనైనా పాక్ ప్రభుత్వం నిరాకరించితే దానికి గల కారణాలను పేర్కొనటం అప్పటికే అవసరమైతే ఆ తరువాత కూడ ఉభయ దేశాలు సంప్రదింపులు సాగించాలని ఢిల్లీ ఒప్పందం నిర్దేశిస్తున్నది.

ఉపఖండంలో మిగిలిన సమస్యల పరిష్కారానికి, అవికూడా ద్విపక్ష సంప్రదింపులలో పరిష్కారం కాగల్గినవి - అదేవిధంగా ఐ.రా.స.లో బంగ్లాదేశ్ సభ్యత్వానికి ఢిల్లీ ఒప్పందం ప్రాతిపదిక కాగలదు. భారత ఉపఖండంలో ఢిల్లీఒప్పందం ఒక నూతన అధ్యాయాన్ని తెరచింది.

యు. జి. సి. స్కేళ్ళు అమలు జరపాలి

ఉపాధ్యాయ వాయకుల డిమాండ్

కడప, ఏప్రిల్ 10

యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ చేసిన సిఫారసులను రాష్ట్రంలోని యూనివర్శిటీ, కాలేజి అధ్యాపకులకు వెంటనే అమలు జరపాలని మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యాయ వాయకుల శ్రీ పి. విజయరామరాజు, ఎ. పి. టి. యు. కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

ప్రకటనలో యింకా యిలావుంది: కోఠారి కమీషన్ సిఫారసులమేరకు ప్రతిఐదుసంవత్సరాల కొకసారి వేతనాల పునర్వ్యవస్థీకరణ జరగాల్సివుంది. ఈ సిఫారసువున్నా, లేకపోయినా మారుతున్న సామాజికఅవసరాలను బట్టి తిరిగి వేతనాలను ఐదేళ్ళలోగా పెంచతున్నారు.

ఈ మూడవ వేతనాలను రాష్ట్రప్రభుత్వం అమలు జరిపిన పుడు ప్లానూ పరియుడు 5 సంవత్సరాలలో అయ్యే అదనపు ఖర్చులో 80 శాతం కేంద్రం భరిస్తుంది. మిగిలిన 20 శాతం మాత్రమే రాష్ట్రప్రభుత్వం భరించవలసి వస్తుంది అలాఅదనంగా భరించాల్సిన మొత్తం పదేళ్ళకు కలిపి దాదాపు రు. 13 లక్షలు మాత్రమే. అలా అమలు జరిపినట్లయితే 1973 జనవరి 1 నుండి కూడా అదనపు వ్యయంలో 80 శాతం కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి యిది ఆర్థికంగా తలనిప్పిచేతప్ప అదనంగా ఖర్చు కలిగించే దర్మ మాత్రం కాదు.

ఈ విషయాలను పరిశీలించవలసి యు. జి. సి. సిఫారసులను రాష్ట్రంలో యూనివర్శిటీ, కాలేజి అధ్యాపకులకు అమలు జరుపుటకు ఎలాంటి అంసయం చేయవసరంలేదు. కనుక వెంటనే యు. జి. సి స్కేళ్ళను అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

ఒక్క ఏడాదిలో మంత్రుల పయాణం ఖర్చు రు. 41 లక్షలు!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

1972-73 లో మంత్రుల ప్రయాణాలు పేతనాలు, ఇతర అలవెన్సులకు మొత్తం రు 41 లక్షలు ఖర్చయింది.

ఈ ఖర్చు 1968-49 లో రు. 9 లక్షలుండగా 1968-69 నాటికి రు. 32 లక్షలకు పెరిగింది.

1968-69 లో రు. 18.05 లక్షలున్న ఈ ఖర్చు 1972-73 నాటికి రు.28.37కు చేరుకుందని హోంశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎస్. హెచ్. మెహనిస్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

మంత్రుల పేతనాలు 1968-49 లో రు 5.69 లక్షలుండగా 1968-69లోరు.12.98 లక్షలు. 1972-73లో 12.38 లక్షలుండింది. పై సంవత్సరాలకు ఇతర అలవెన్సులు వరుసగా రు. 1.02 లక్షలు, రు. 0.99 లక్షలు, రు. 0.98 లక్షలు ఉన్నాయి.

ఈ ఖర్చు పరిమితివిధించే ప్రతిపాదన లేమీ లేవని మెహనిస్ చెప్పారు.

ప్రధాని పర్యటనలు

1973 జనవరి 1 నుండి 1974 జనవరి 31 వరకూ ప్రధాని శ్రీమతి గాంధీ వివిధ రాష్ట్రాలలో 10 పర్యటనలు జరిపారు. అవి ఉత్తరప్రదేశ్ లో 13 సార్లు అధికారికంగా, నాలుగుసార్లు అనధికారికంగా పర్యటించారు. ప్రధాని ప్రయాణం అలవెన్సుగాని, దిన భత్యంగాని తీసుకోరు. అయితే ఈ పర్యటనల్లో ఆమెవెంట వెళ్ళిన సెక్రటేరియట్ అధికార్లు ప్రయాణం అలవెన్సులు, డైలీ అలవెన్సులకు రు. 1377.40 తీసుకున్నారు.

1375 గ్రామాలలో 103 కూలి దండుపాదయాత్రాదళాలప్రచారం

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ నిర్ణయాలను వివరిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీగుజ్జుల యల్లమందారెడ్డి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 10

భూమికోసం, న్యాయమైన కూలికోసం, సామాజిక పీడనకు వ్యతిరేకంగా నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించటానికి తెలంగాణలో జరుగనున్న అఖిలభారత వ్యవసాయ కార్మిక మహాసభను జయప్రదం చేసే నిమిత్తం 103 కూలికండు పాదయాత్రా దళాలద్వారా రాష్ట్రంలోని 1375 గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం జరపాలని నిర్ణయించామని, ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి నిన్న యిక్కడ సమావేశమైన ప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ కార్యవర్గం నిర్ణయాన్ని తెలియజేశారు.

మహాసభను జయప్రదం చేయటానికి అఖిలభారత కేశ్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ తుర్రెడ్ర రాజేశ్వరరావు నవిరోజులపాటు రాష్ట్రంలో వుండి సన్నాహాలను పర్యవేక్షిస్తారని ఆయన అన్నారు.

ఈనెల 18 నుండి 25 వరకు జరిగే ఈ పాదయాత్రల సందర్భంగా గ్రామాలలో కూలి రేట్ల ప్రచారం; కౌలుతరణ కమిటీల ఏర్పాటు జరుగుతుందని ఆయన తెలిపారు.

మహాసభ నాటికి రాష్ట్రంలో రెండులక్షల వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం పూర్తి అవుతుందని, మరుసటి ఒక లక్ష తెచ్చుకోవటం సభ్యత్వం పూర్తి అవుతుందని తెలిపారు.

ఈ పాదయాత్రా దళాలలో వ్యవసాయ కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొంటారనీ, హైమ్ నాటికే డిమాండ్లను, మహాసభ సందేశాన్ని ప్రతిగ్రామంలోని వ్యవసాయ కార్మికులకు అందిస్తారనీ, అక్కడ వ్యవసాయ కార్మికులు ఈ విధంగానే మరో గ్రామానికి పాదయాత్రగా బయలు దేరుతారనీ, ఈ విధంగా జరిగే యాత్రను సమన్వయం చేసే వ్యవసాయ కార్మికసంఘ ముఖ్య కార్యకర్తలు యాత్ర ముగింపువరకూ కొనసాగుతారని ఆయన వివరించారు.

ఇనికాక కరపత్రాలు పంపిణీ, గ్రామస్థుల సమీకరణలు, సైకిళ్ళ దళాలద్వారా కూడా ప్రచారం ముమ్మరంగా సాగుతుందని అన్నారు.

వ్యవసాయ కార్మిక ఉద్యమంలో మహిళా కార్మికుల పాత్రను వివరిస్తూ మహాసభకు హాజరయ్యే దాదాపు వెయ్యిమంది ప్రతినిధుల ప్రేక్షకులలో మహిళా కార్మికులకు తగు ప్రాతినిధ్యం వుంటుందని ఆయన తెలిపారు.

ఎర్రజెండా యాత్రలు

దున్నేవానికే భూమి అనే నినాదంతో పోరాటం సాగింది, నిజాం కర్కశ పాలనలో దురాగతాలు గురైనకు ఎలైన అమరవీరుల సంస్మరణార్థం వరంగల్ జిల్లా జనగామ తాలూకా కవిపెండ్లనుండి ఎర్రజెండాయాత్ర ప్రారంభమై నల్గొండ, కృష్ణా, గుంటూరు జిల్లాల మీదుగా మహాసభ ప్రారంభం నాటికి తెలంగాణ చేరుకుంటాయనీ, అదేవిధంగా దివితాలూకా నుండి, ఆంధ్రమీదుగా పోరాటంలో అసువులు బాసిన వీరనారి చిట్యాల్ తదితరుల సంస్మరణార్థం ఎర్రజెండా యాత్ర ప్రారంభమై దివి తాలూకా, తెలంగాణ తాలూకా గ్రామాలలో ప్రచారంచేసుకుంటూ మహాసభకు చేరుకుంటుందనీ, వినుకొండ నుండి కూడా మరో ఎర్రజెండా యాత్ర ప్రారంభమౌతుందని శ్రీ యల్లమందారెడ్డి వివరించారు.

మహాసభ ముగింపు రోజున బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.

ఉక్కు విధానం కొనసాగింపు

లోక్‌సభలో మంత్రి మాలవ్యా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

లోగడ శ్రీ మోహన కుమారమంగళం రూపొందించిన ఉక్కువిధానాన్ని వెనక్కు మళ్ళించడానికి కాదు ప్రభుత్వస్తున్నానన్న ఆరోపణలను ఉక్కు, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నేడు లోక్ సభలో ఖండించారు.

జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన తనపై వచ్చిన ఆరోపణలను తిరస్కరించారు.

"స్టీల్ అథారిటీని పునర్వ్యవస్థీకరించాలన్న ప్రతిపాదనపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. స్టీల్ అథారిటీ అధ్యక్షుడిగా నేనే పరిశ్రమలకు మరిన్ని అధికారాలుఅందచేయడ మేప్రభుత్వ ఉద్దేశమని, శ్రీ మోహన్ కుమారమంగళం రూపొందించినఉక్కువిధానంఇకమీదటకూడా విరళ్ళంతరంగా కొనసాగుతుందని, ఆ విధానాన్ని పేరుకార్యదానికి కా నెవ్వటికీ ప్రయత్నించనని శ్రీ మాలవ్యా సభకు హామీ ఇచ్చారు.

స్టీల్ అథారిటీకి ప్రత్యామ్నాయ సంస్థను ఏర్పాటుచేసే ఉద్దేశమేదీ లేదని స్పష్టీకరించారు.

బొగ్గు కొరత

బొగ్గు రవాణా సక్రమంగా జరగని విషయం వాస్తవమేనని, ఉక్కు ఫ్యాక్టరీల్లో బొగ్గు నిల్వలు చాలా తక్కువగా వున్నాయని శ్రీ మాలవ్యా అన్నారు.

అయితే బొగ్గు కొరత మూలంగా ఒక్క ఉక్కు ఫ్యాక్టరీ యాడా మూసివడలేదన్నారు.

రైల్వే కార్మికులు పనిపనే సమ్మె చేస్తున్నందువల్ల, బొగ్గు కొరతవల్లా బొగ్గు సక్రమంగా సరఫరా కావడం లేదని ఆయన అన్నారు.

రైల్వే కార్మికుల పాల్గొనడం పెరిగితే తప్ప బొగ్గు కొరత సమస్య పరిష్కారం కాదని చెప్పా, ప్రదేశ్ యూనియను తమ సభ్యులపై ఆదుపు కోల్పోయా యన్నారు.

రైల్వే, ఉక్కు మంత్రిత్వ శాఖలమధ్య సమన్వయం లేకపోలేదని, బొగ్గు కొరతను ఏదో ఒక మంత్రిత్వ శాఖనే విమర్శించడం అనుచితమని శ్రీ మాలవ్యా అన్నారు.

మద్రాసు-గూడూరు రైల్వే విద్యుదీకరణ పథకం

మద్రాసు, ఏప్రిల్ 11

దక్షిణ మధ్య రైల్వేలోని మద్రాసు - గూడూరు, మద్రాసు - తిరువల్లూరు ఫ్రాంగేట్ విద్యుదీకరణ పథకాల పర్యవేక్షకు తమిళనాడు విద్యుత్ మంత్రి శ్రీ రామన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రామనాథన్ ప్రసంగిస్తూ రైల్వేపై విధించిన 15 శాతం విద్యుత్ కోతను తగ్గించాలని కోరారు.

జెంషెడ్‌పూర్‌లో బాష్పవాయువు

పాట్నా, ఏప్రిల్ 10

గతరాత్రి జెంషెడ్‌పూర్‌లో కొనసాగుతున్న ప్రదర్శనచేస్తున్న ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. అంతకు ముందు లాఠీఛార్జి చేశారు.

బీహారులో 47 మంది పై డిఆఫీసర్ల పస్పెన్షన్

పాట్నా, ఏప్రిల్ 10

అవినీతి ఆరోపణలపై బీహార్‌లోని 47 మంది పై డిపార్టుమెంటు అధికార్లు ఉద్యోగాల నుండి సస్పెండు చేయబడ్డారు. మరో 40 మందిపై డిపార్టుమెంటల్ విచారణ ప్రారంభమైనట్లు నేటి రాత్రి అధికారు పూర్వకంగా తెలియచ్చేసారు.

పాట్నాలో కాంగ్రెసేతర కాంగ్రెసు ఖాళీ చేయడంలో బాధ్యులైన అధికార్లందరినీ సస్పెండు చెయ్యవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ప్రధాన కార్యదర్శిని కోరారు. పాట్నాలో మూడు అక్షర దొంగ రేషన్ కార్డులు జారీచేసినట్లు బయటపడింది. గయ, దర్భాంగ్, రాంచీ, పురికొన్ని ఇతర ప్రదేశాలలో కూడా యిటువంటి తప్పుడు తీర్మానంబున్నట్లు తెలస్తోంది.

అవినీతి ఆరోపణల కారణం వల్లనూ అధికార్లు తొలగించబడినవారిని తిరిగి నియమించాలని ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శికి తెలిపారు.

పట్నాలో మూడు అక్షర దొంగ రేషన్ కార్డులు జారీచేసినట్లు బయటపడింది. గయ, దర్భాంగ్, రాంచీ, పురికొన్ని ఇతర ప్రదేశాలలో కూడా యిటువంటి తప్పుడు తీర్మానంబున్నట్లు తెలస్తోంది.

అవినీతి ఆరోపణల కారణం వల్లనూ అధికార్లు తొలగించబడినవారిని తిరిగి నియమించాలని ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శికి తెలిపారు.

బాగు కొరత

బొగ్గు రవాణా సక్రమంగా జరగని విషయం వాస్తవమేనని, ఉక్కు ఫ్యాక్టరీల్లో బొగ్గు నిల్వలు చాలా తక్కువగా వున్నాయని శ్రీ మాలవ్యా అన్నారు.

అయితే బొగ్గు కొరత మూలంగా ఒక్క ఉక్కు ఫ్యాక్టరీ యాడా మూసివడలేదన్నారు.

రైల్వే కార్మికులు పనిపనే సమ్మె చేస్తున్నందువల్ల, బొగ్గు కొరతవల్లా బొగ్గు సక్రమంగా సరఫరా కావడం లేదని ఆయన అన్నారు.

రైల్వే కార్మికుల పాల్గొనడం పెరిగితే తప్ప బొగ్గు కొరత సమస్య పరిష్కారం కాదని చెప్పా, ప్రదేశ్ యూనియను తమ సభ్యులపై ఆదుపు కోల్పోయా యన్నారు.

రైల్వే, ఉక్కు మంత్రిత్వ శాఖలమధ్య సమన్వయం లేకపోలేదని, బొగ్గు కొరతను ఏదో ఒక మంత్రిత్వ శాఖనే విమర్శించడం అనుచితమని శ్రీ మాలవ్యా అన్నారు.

కర్పూరీఠాకూర్ ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 10

పరైవ సమయంలో రాజీనామా చేయబోతే తమ పార్టీ శాసనసభ్యులకు అనుమతి ఇస్తానని సంయుక్త సోషలిస్టుపార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ కర్పూరీ ఠాకూర్ తెలియ జేశారు. జనసంఘ్ లెజిస్లేచర్లు, తమ పార్టీ లెజిస్లేచర్లు ఒకేసారి రాజీనామా చేస్తారని అన్నారు.

ఇది ఇలావుండగా విద్యార్థులు, యువకులు నేడు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాలముందు ధర్నాలు జరిపారు. ప్రభుత్వ యంత్రాంగం స్థంభించిపోయిందని కార్యాచరణ కమిటీ తెలియ చేయగా, ప్రతిచోటా పరిస్థితి సాధారణంగా వుందని అధికార ప్రతినిధి తెలిపారు.

నొస్సం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రజతోత్సవాలు

నొస్సం, ఏప్రిల్ 11

కర్నూలుజిల్లా నొస్సం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రజతోత్సవాలు గత నెల 31 నుండి యీనెల 2 వరకు మూడురోజులు జరిగాయి.

మొదటిరోజు శ్రీ చిరెడ్డి వెంకటరెడ్డి పతాకావిష్కరణ చేశారు. కొమ్మేకుంట్ల సమితి మాజీ అధ్యక్షులు శ్రీ పై. నారాయణరెడ్డి వైజ్ఞానిక ప్రదర్శనాన్ని ప్రారంభించారు. సాయంత్రం విద్యార్థినీ, విద్యార్థులకు అందాలపోటీలు జరిగాయి.

రెండవరోజు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు అధ్యక్షతన శ్రీ సరాల రామిరెడ్డి అష్టావధానం చేశారు. సాయంత్రం అశ్వగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. పుల్లయ్య కళ్ళ అధ్యక్షతన సాహిత్య సమావేశం జరిగింది. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు సంగీతం నృత్య అభినయాలగురించి మాట్లాడారు. అనంతరం పురప్రముఖులు శ్రీ కె. పెద్దకంరెడ్డి ఈ పాఠశాలకు గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన శ్రీయుతులు ఎం. రామన్న, ఆర్. రామిరెడ్డి, డి. ఎస్. పుల్లయ్య కర్నూలు రజతోత్సవ కమిటీ నూతన వస్త్రాలిచ్చి సత్కరించింది.

మూడవ రోజున ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి బాలుర విశ్రాంతి గృహంగా నిర్మించిన రజతోత్సవ స్మారక మందిరానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కె. అంకిరెడ్డి నిటి పరపరా ఫ్రార్థనతో ప్రారంభోత్సవం చేశారు. తర్వాత జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ టి. పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ప్రసంగించారు. శ్రీ ఆర్. రామిరెడ్డి విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

సాలూరు జూట్‌మిలుకు రు. 25 లక్షలు మంజూరు

విశాఖపట్నం, ఏప్రిల్ 10

శ్రీకాకుళం జిల్లా సాలూరులో సహకార రంగంలో నిర్మించదలచిన జూట్‌మిల్లు పెట్టుబడికింద ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేసింది.

ఈ విషయాన్ని సహకార సంఘాల అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

తమిల్లుకు సంబంధించిన వివరాలను కలకత్తాకు చెందిన ఒక సంస్థ రూపొందించిందని ఆయన తెలిపారు.

దీనికోసం గిరిజన సహకార సంఘం యీ విల్లుకు సంబంధించిన షేర్లు కొనుగోలు చేయడానికగాను జాతీయ సహకార అభివృద్ధి సంస్థ మరొక 15 లక్షలు సొమ్ము కేటాయించిందని తెలిపారు

114 లక్షల టన్నుల ఆహార ధాన్యాల పంపిణీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

గత సంవత్సరం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా మొత్తం దాదాపు 114 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పంపిణీ చేయబడ్డాయి. 1972 సంవత్సరంలో 105 లక్షల టన్నులు మాత్రమే పంపిణీ చేయబడినాయి.

ఆహార మంత్రిత్వ శాఖ విడుదలచేసిన 1973-74 వార్షిక నివేదికలో యీ విషయం వెల్లడైంది.

1972 లో 165 వేల రేషన్ షాపులు పని చేయగా, 1973 సంవత్సరాంతానికి 207 వేలు పనిచేశాయి.

పటిష్టమైన రేషనింగ్ పద్ధతివలన 1973 లో 1 కోటి 71 లక్షల మందికి రేషన్ ఇవ్వబడింది. అంతక్రితం 1 కోటి 61 లక్షల మందికి రేషన్ అందచేయబడింది.

"బాధ్యతలు అప్పగించండి: వేతనాలు పెంచవద్దు"

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 10

"నాటికి వ్యక్తి చెందుతున్న మలేరియాను నిర్మూలించటానికి సమ్యుక్తను నిరయోగించండి. మమ్యులను పొదుపు పట్టిలో మరింత కిందపడకండి. మాకు సరైన బాధ్యతలు యివ్వండి. వేతనాలు పెంచనవసరంలేదు" జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం నిర్వహించి (డబ్ల్యు. హెచ్. ఓ) నేడు రాష్ట్ర అధికారులకు చేసిన విజ్ఞప్తి ఇది.

మలేరియా నిర్మూలన పథకాన్ని 1958లో అమలుచేయటం ప్రారంభించారు. 1967 వరకు ఒక ప్రత్యేక శాఖ ఆజమాయిషీలో కార్యక్రమం కొనసాగింది. మన రాష్ట్రంలో మలేరియా కారణంగా మరణించేవారి సంఖ్య దాదాపుగా సున్నా అయింది. యస్. యం. యు. పి. నిర్బంధిత కుటుంబ నియంత్రణ శాఖ నిర్బంధిగా మార్పు చేశారు. తిరిగి మలేరియా దాడులు విజృంభించాయి మన రాష్ట్రంలో 1973 లో ఒక్క మలేరియా కేసుకూడ లేదు

1970 లో 12879 మంది మలేరియాకు గురయ్యారు 1973 లో 80 వేల మందికి మలేరియా సోకింది. 1971 లో 943 మంది మలేరియా కారణంగా మరణించారు తిరిగి మలేరియా నిర్మూలన మలేరియా నిర్మూలన పథకాలు అమలుకు కేటాయించిన నిధులలో రాష్ట్రంలో ఆరోగ్య సంబంధమైన సమస్యలు తీవ్రతరమయే ప్రమాదముంది.

ఆంధ్రవర్కర్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్, యస్ యం.ఎ. వర్కర్స్ అసోసియేషన్, యన్ యం ఎ. పి లాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్, ఆంధ్ర హెల్త్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్, కృష్ణాజిల్లా ఆర్ ఎచ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు సభ్యులు సమావేశం నేటి సాయంత్రం జిల్లా మలేరియా ఆఫీసర్ శ్రీ బి జె రావు అధ్యక్షతన జరిగింది.

జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మలేరియా నిర్మూలనకోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పూర్వం మాదిరిగా ప్రత్యేక శాఖ ఆజమాయిషీలో పనిచేయాలని అమలు పరచాలని కోరారు.

రాష్ట్రపతి గిరితో శ్రీమతి అలెండీ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

శ్రీమతి హార్టెన్సియా అలెండీ యీ రోజు రాష్ట్రపతి శ్రీ గిరిని కలుసుకున్నారు

శ్రీమతి అలెండీ పెంట ఖుమారి ఇనుపెరా అలెండీకూడ వున్నారు. భారతదేశంలో రాష్ట్రపతికో వీసు 16 నిమిషాలు గడిపారు.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి ప్రకటన

కళాశాల అవరణలో ప్రశాంత వాతావరణాన్ని కలిగించేందుకు పంపు వ్యతిరేక శక్తులపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వ కళాశాల విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ కె. సుబ్బరాజు కళాశాల ప్రిన్సిపాల్‌ను, ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

ట్రేడ్‌యూనియన్లు సెకరించే రాజకీయ పార్టీల నిధులు

నిషేధించే ప్రతిపాదనలేదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ట్రేడ్ యూనియను తమ సభ్యులవద్ద నుండి రాజకీయ నిధులు సేకరించడాన్ని ప్రభుత్వం నిషేధించే ప్రతిపాదన ఏదీలేదని నేడు లోక్‌సభలో హోమ్ మంత్రి యివ్వగల్గింది.

ట్రేడ్ యూనియన్ చట్టానికి రాజకీయ నిధులు సేకరించడం అనుబద్ధమైనదగ్గ అని శ్రీ మల్లన్న, తపరుచులకు కార్మికశాఖ డిప్యూటీమంత్రి శ్రీదాంగోవిందవర్మ చెప్పారు.

ఎన్నికలలో తాము ఎంపిక చేసుకున్న అభ్యర్థులను బలపరచేందుకై వినియోగించుకుందుకు ట్రేడ్ యూనియన్లు నిధులు వసూలు చెయ్యవచ్చును.

ట్రేడ్ యూనియను రశీదులు యివ్వకుండా నిధులు వసూలు చేసినట్లు ప్రత్యేక సభలకు తమ దృష్టికి తీసుకువస్తే, అట్టి ఫిర్యాదుల విషయంలో చర్యలు తీసుకోడానికి మంత్రి అంగీకరించారు

రిజిష్టరైన ట్రేడ్‌యూనియన్లు తమ నిధులను ఆ యా ట్రేడ్‌యూనియన్ సభ్యుల లాభాలకు యూనియన్ భావించిన విధంగా వినియోగించేందుకు అధికారం గలదని చెప్పారు.

నిధులను దుర్వినియోగపరిస్తే, ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రారు అట్టి యూనియన్లపై చర్య తీసుకుంటారని చెప్పారు.

ట్రేడ్‌యూనియన్లకు సంబంధించిన నిబంధనలతో కూడిన వార్షికమైన సంక్షిప్త పద్దు వివరాలను సభలో వుంచనున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వ కళాశాలల ఇంటర్ విద్యార్థులచే క్లాసుల బహిష్కరణ

విజయవాడ, ఏప్రిల్ 11

స్థానిక ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో యీ రోజు ఉదయం యూనైటెడ్ ఇండిపెండెంట్స్ చెందిన కొందరు విద్యార్థులు బయటి సంఘ వ్యతిరేక శక్తులు కొందరితో కలసి కళాశాల ఆవరణలో జూనియర్ ఇంటర్ విద్యార్థి శ్రీ నాగార్జున పరప్రసాద్‌ను కర్రలు, ఇనుప చువ్వలతో కొట్టారు.

అందుకు నిరసనగా ఇంజర్మీడియట్ విద్యార్థులు తరగతులు బహిష్కరించారు

కళాశాల ఆవరణలో సంఘ వ్యతిరేక శక్తుల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ కళాశాల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నవారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా విద్యార్థులు కోరారు.

యు.పి. బంద్ విఫలం

లక్నో, ఏప్రిల్ 11

"సమాజాన్ని రక్షించండి" అనే నినాదంతో ఉత్తర ప్రదేశ్ బంద్‌కు మిత వాద పార్టీ లిచ్చిన పిలుపు దాదాపు రాష్ట్ర మంతటా పూర్తిగా విఫలమయింది.

రాజధానిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు మామూలుగానే పని చేశాయి. వారాంతం విశ్రాంతిని చూసి వేయండి ఉన్న పెద్ద మార్కెట్లవద్ద చిల్లర కొట్ల అమ్మకాలు యథావిధిగా సాగిపోయాయి.

రాష్ట్రంలో రోడ్డు, రైల్వే, విమానయానలకు ఎలాంటి అంతరాయము జరగలేదు ప్రాథమిక పాఠశాలలు, జూనియర్ హైస్కూళ్లు నడిచేయి డిగ్రీ కాలేజీలు యూనివర్శిటీలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముందు జాగ్రత్త ఉద్యోగా మూసివేశారు.

వారణాసి, ప్రతాప్‌గఢ్, రామ్‌పూర్, మీరట్, వారణాసివంటి పెద్ద కేంద్రాల్లో బంద్ అన్న పేరేలేదు.

వారణాసివంటి పెద్దకేంద్రంలో ఉదయం కేవలం 600 మంది ప్రదర్శన జరిపారు. బెనారస్ హిందూ యూనివర్శిటీ విద్యార్థులెవ్వరూ ఇందులో పాల్గొనలేదని హోం శాఖ

కాలేజీల్లో డొనేషన్ల క్రమబద్ధానికి చట్టం

లోక్‌సభలో ఆరోగ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్రైవేటు మెడికల్ కాలేజీల విద్యార్థుల నుండి వసూలుచేసే విశాలమైన క్రమబద్ధం చేసేందుకు ప్రభుత్వం త్వరలోనే శాసనాన్ని తీసుకువస్తుందని నేడు లోక్‌సభలో ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ చెప్పారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏటి దాని కన్న వసూలు చెయ్యలేదని అయన చెప్పారు.

అదనంగా విద్యార్థులను చేర్చుకోడానికి తగిన కొఠారియాలు లేకపోయినప్పటికీ, ప్రైవేటు మెడికల్ కళాశాలలు అనుమతించబడిన సంఖ్యను మించి విద్యార్థులను చేర్చుకున్నందుకుకొన్నిటి ప్రైవేటు మెడికల్ కళాశాలల గుర్తింపును రద్దుచెయ్యవలసిందిగా భారత మెడికల్ కౌన్సిల్ కేంద్ర ప్రభుత్వానికి నేడు సమర్పించిన నివేదికలో సిఫార్సుచేసినట్లు కరణ్‌సింగ్ ప్రధాన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండు కళాశాలలను, బెంగుళూరులో ఎనిమిది కళాశాలలకు (రెండు ప్రభుత్వ కళాశాలలోనవి) యిదివరకు మహారాష్ట్ర ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న పోలూపూర్ కళాశాల నుంచి మెడికల్ కౌన్సిల్ తన నివేదికలో పేర్కొంది. విన్నవే నివేదిక ప్రభుత్వానికి అందిందని కరణ్‌సింగ్ చెప్పారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతోను, విశ్వవిద్యాలయాలతోను సంప్రదించిన తర్వాత నివేదికను పరిశీలిస్తామని అయన చెప్పారు.

విదేశీ సహాయం తీసుకోలేదు

భారతదేశంలో డిజైన్ చెయ్యబడిన పాకిస్తాన్ యుద్ధ కైదీల కోసం విదేశీ సహాయం యేదీ తీసుకోలేదని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్న మూలకమైన సమాధానంలో తెలిపారు.

ప్రస్తుతం న్యూఢిల్లీలోని రీజినల్ పాస్‌పోర్టు ఆఫీసు అవరణలో శేరళకు ఏర్పాటు చెయ్యబడిన ప్రత్యేక యూనిట్, కొచ్చిన్‌లో అవసరమైన ఆఫీసు, బిల్డింగు, యితర కార్యాలయ, నివాస ఏర్పాట్లు పూర్తికాగానే అక్కడికి తరలింపబడుతుందని లోక్‌సభలో ప్రశ్న పూర్వక సమాధానంలో తెలిపారు.

గుర్తింపు రద్దు చెయ్యవలసిందిగా సిఫార్సు చెయ్యబడిన కొమ్మిది కళాశాల విద్యార్థుల భవిష్యత్తు విషయంలో సర్వత్ర ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుంటుందనీ ఆ విద్యార్థుల ప్రయోజనాలను, ప్రమాణాలను కాపాడవలసిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొంటుందనీ కరణ్‌సింగ్ చెప్పారు.

కొన్ని మెడికల్ కళాశాలలు డొనేషన్, కాపిటేషన్ ఫీజు వసూలు చేయనవిషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీఆర్డున్ సేఠీ ప్రశ్నించగా, కొన్ని కాలేజీలు కాపిటేషన్ ఫీజులు, విరాళాలు కూడా వసూలుచేశాయని మంత్రి చెప్పారు. అయితే అలా వసూలు చేసిన మొత్తాలలో ఒక కళాశాలకు, మరొక కళాశాలకు మధ్య తేడాలు వున్నాయని కూడా మంత్రి చెప్పారు.

ప్రభుత్వ కళాశాలలు, కాపిటేషన్ ఫీజులు, విరాళాలు వసూలు చెయ్యడంలేదనీ, అవి కూడా అనుమతించబడిన సంఖ్యకంటే అదనంగా విద్యార్థులను చేర్చుకున్నాయనీ మెడికల్ కౌన్సిల్ తెలిపినట్లు మంత్రి తెలిపారు.

మెడికల్ కళాశాల ప్రమాణాలు అభివృద్ధికి అవసరమైన శ్రద్ధతీసుకుంటామని రాష్ట్రాల ఆరోగ్య శాఖల మంత్రులు హామీ యిచ్చినట్లు అయన చెప్పారు.

అడ్మిషన్ల విషయంలో ప్రభుత్వం నిద్రపోతోందని శ్రీ కె. అక్కన్న చేసిన విమర్శను అయన నిరాకరించి, కౌన్సిల్ నిబంధన యిస్తుంటే అందిందనీ, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటుందని అన్నాడు.

ఈ క్రింది మెడికల్ కళాశాలల గుర్తింపును రద్దుచెయ్యవలసిందిగా మెడికల్ కౌన్సిల్ సిఫార్సుచేసిందని మంత్రి చెప్పారు.

కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల (ప్రైవేటు), కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్-(ప్రైవేటు). బెంగుళూరు మెడికల్ కళాశాల (ప్రభుత్వ కళాశాల). మెడికల్ కళాశాల బళ్ళారి (ప్రైవేటు), కస్తూరిబా మెడికల్ కళాశాల, మణిపాల్ (ప్రైవేటు). గుల్బర్గా మెడికల్ కళాశాల (ప్రైవేటు), కె. ఎల్. ఎస్. మెడికల్ కళాశాల, బెల్గాం (ప్రైవేటు), కె. జె. యాం మెడికల్ కళాశాల, దావణగిరి (ప్రైవేటు). వి. యం. మెడికల్ కళాశాల, సోలాపూర్ (ప్రైవేటు) ఇటీవల దీన్ని మహారాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

కాగలదని ప్రతిపక్షాలు తెలిపాయి. కోర్టు ముందున్న వ్యవహారాన్ని సభ ముందు పెడితే అందులో తాము పాలుపంచుకోలేమన్నారు.

ప్రతిపక్షాల తరపున శ్రీయుతులు ఇంద్రజిత్‌గుప్తా, హరిన్ ముఖర్జీ, కమ్యూనిస్టు ఎస్. యస్. మిరాజ్ (సిపిఐ), మదురిమాయి నరసింహగుప్త (సోషలిస్టు), కళ్యనాథన్ (డి.ఎం.కె.) సమీమ్ ఎ సమీమ్ (ఇండి)లు వారించారు.

గోఖలే సమాధానం

మధ్యలో న్యాయ శాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే జోక్యం చేసుకుంటూ అత్యవసర పరిస్థితి ఉద్భవించినదేనని పునరుద్ఘాటించారు. అవసరమయితే దీన్ని కోర్టుముందు ప్రభుత్వం సమర్థించుకోగలదన్నారు.

పై తేదీన జరిగినపార్లమెంటరీ వ్యవహారాల సభా సంఘంలో అంగీకార పరిష్కారమేదీ జరగలేదని ప్రతిపక్షనాయకులన్నారు. ఈ వ్యవహార మంతటినీ శ్రీ ఎ.పి.జైన్ కోర్టు ముందుందాకనే వారు చెప్పారు.

పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం ఏదైనా ఉత్తర్వు తప్పుదారిపట్టినదా కాదా అని చెప్పేది స్పీకర్ కాదనిపిల్లాన్ అన్నారు. ఈ సమస్యపై ఎవరైనా కోర్టుకు వెళ్ళొచ్చు. నాకు సభా కార్యక్రమాలే ప్రధానం అని చెప్పారు.

అపహాస్యంపాలైన సభ

ప్రతిపక్షాన్ని బయటికి వెళ్ళిపోతున్న సమయ ఎస్. ఎం. బెనర్జీ (కమ్యూ) మాట్లాడుతూ "సభను అపహాస్యం పాలైస్తున్నారు దీనికి నిగ్గుపడుతున్నాం" అన్నారు.

'ఎవరు అపహాస్యం పాలైస్తున్నారో తర్కిశే చెబుతుంది' అని స్పీకర్ తిప్పికొట్టారు. బెనర్జీ బయటికి వెళ్ళిపోయిన తర్వాత స్పీకర్ మాట్లాడుతూ "ప్రతిపక్షాలకు అంతరాయమివ్వడానికి సాధ్యమైనంతకాలం చేశాను. వారిని (ట్రెజరీ బెంచీలను) బాధకాలం పెండింగ్‌లో ఉంచాను. దాన్నుంచి అ విషయం చర్చించాలంకూడా" అన్నాడు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ పుదుచ్చేరి ఉత్తర్వు రాజ్యాంగ రీత్యా చెల్లుతుందా అవుతుందా? కాదా? అన్న సమస్యను కేవలం మెరిటీతో నిర్ణయించరాదన్నారు.

ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నరుకాలు అత్యున్నతమైనవనీ, యీ అధికారాలను ఎగ్జిక్యూటివ్ కాదనరాదని శ్రీ గుప్తా అన్నారు.

పుదుచ్చేరిబడ్జెట్‌ను ఆమోదించవలసిందే. అయితే రాష్ట్రపతి ఉత్తర్వు రాజ్యాంగరీత్యా చెల్లుతుందని మెజారిటీద్వారా నిర్ణయించరాదు. యీ సమస్యను నెమ్మదిగా ఆలోచించవలసిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొంటుందనీ కరణ్‌సింగ్ చెప్పారు.

త్రైపాక్షిక ఒప్పందం ప్రాతిపదికగా సుస్థిర శాంతి

శ్రీమతి గాంధీతో చర్చల అనంతరం ముజిబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఉపఖండంలో సుస్థిర శాంతికి త్రైపాక్షిక ఒప్పందం ప్రాతిపదిక కాగలదని బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్‌రహమాన్ అభిప్రాయాన్ని వెల్లడించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో నేటి సాయంత్రం 90 నిముషాలపాటుజరిపిన అనంతరం ముజిబుర్ రహమాన్ విలేకరులతో మాట్లాడుతూ శ్రీమతి గాంధీతో చర్చలసంతృప్తికరంగాజరిగాయనిఅన్నారు.

భారత్, బంగ్లాదేశ్‌ల స్నేహ సంబంధాలు, శాంతియుత సహజీవనంలో వాటికి విశ్వాసం కలదని అన్నారు. పరస్పర సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని రెండు దేశాలు విశ్వసిస్తున్నాయని అన్నారు.

శ్రీమతి గాంధీతో అనేక సమస్యలపై సంప్రదింపులు జరిపానని అయన అన్నారు.

ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ రంగంలో పరస్పర కాలు పరిణామాలను కూడా పరిశీలించామని అన్నారు.

బంగ్లాదేశ్ అన్ని దేశాలతో స్నేహాన్ని కోరుకుంటున్నదనీ, ఏ దేశంతోను శత్రుత్వాన్ని కోరుకోవడం లేదని అన్నారు.

మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆసియా దేశాల పాత్రను గురించి శ్రీమతి గాంధీతో చర్చించానని అన్నారు.

తిరిగి భారతదేశాన్ని సందర్శిస్తానని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

తన భారతదేశ పర్యటన శేషాలను బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమాల్ హుసేన్ భారత ప్రభుత్వంతో బంగ్లాదేశ్ నిర్ణయిస్తారని అన్నారు.

ప్రస్తుతం తన ఆరోగ్యం బాగావుందని, అయితే మరికొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా యిచ్చారని అన్నారు.

శ్రీమతి అలెండి

(1వ పేజీ తరువాయి)

తుల్యద్వారా సోషలిజం సాధించాలనుకున్న జనతాపార్టీ ప్రణాళికా స్వామ్యం ఆ రోజే అంతమయింది.

ప్రపంచంలోని శాంతికాముక ప్రజలు ద్వేషించే పాసిస్టు సైనికముఠా విధ్వంసకర పాలన గత 7 నెలలుగా చలిస్తున్నది. సైనిక ప్రభుత్వం ఆధునికంగా అత్యధునాతన ఎత్తిపోతలని ప్రదర్శించింది. వారు ప్రజలను కాల్చివేస్తున్నారు. హత్యచేస్తున్నారు. హింసిస్తున్నారు. విర్రవీగిస్తున్నారు. అక్కడ ప్రజలందరూ ఒకటోట్ల సమానమే. స్వాతంత్ర్యం లేదు. వ్యక్తిగత స్వాతంత్ర్యంలేదు. కమ్యూనిస్టులకు లేదు. క్రైస్తవులకున్నూ. రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా పనిచేసేందుకు హక్కులేదు. సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీ అనుమతించారు.

రక్తపాతంద్వారా, రాజ్యాంగ ఉల్లంఘనద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్యచేసి అధికారంలోకి వచ్చినందున సైనిక ముఠా ప్రజాతంత్ర శక్తుల తోడ్పాటును కోల్పోయింది.

పాసిజంపై చిలీ ప్రజలు సుదీర్ఘమైన, వీరోచిత పోరాటాన్ని జరుపుతున్నారు. భారతితో అన్నిదేశాలలోని ప్రగతిశీల శక్తుల తోడ్పాటు, సంఘీభావం వున్నది. సైనికముఠా పాశవిక దుర్మార్గం హత్యాకాండను, కాన్సెంట్రేషన్ క్యాంపులను ప్రగతిశీల శక్తులు ఖండిస్తున్నాయి.

అమెరికా సామ్రాజ్యవాదులు వారి కాబేదార్లనుండి సైనిక ముఠాకు డబ్బూ, ఆయుధాలు, సాంకేతిక సహాయం అందిస్తున్నప్పటికీ, పాసిజాన్ని కూలద్రోసే అంతిమ లక్ష్యాన్ని సాధించేందుకు చిలీ ప్రజల పోరాటాన్ని చేపట్టారు. స్వాతంత్ర్యం, సామాజిక పురోగతి లక్ష్యాన్ని సాధించగలమనే దృఢ విశ్వాసం చిలీ ప్రజలకు వున్నది.

వారికి అయుధాలున్నాయి. అయితే నేరాలతోను, బెదిరింపు సామాజిక ప్రగతిని అరికట్టడంలో వారు విజయులుకాలేరు. ఉరిశిక్ష మాదే. ప్రజలే ఉరిశిక్ష వేస్తిస్తామో అన్న డాక్టర్ అలెండి తుది పలుకులను శ్రీమతి అలెండి స్మరణకు తెచ్చారు.

"చిలీలో పాసిజం విజయం పొందలేదు. మాఒక్క దేశం ఒంటరిగాలేదు. ప్రగతిశీల శక్తులన్నిటినుండి తొడ్పాటు, సంఘీభావం అభిస్తున్నది. మానవహక్కులను ఉల్లంఘించడాన్ని, రాజకీయ పార్టీలను నిషేధించడాన్ని పార్లమెంట్ నిరర్థకంచేయటాన్ని, ట్రేడ్ యూనియన్లను నిషేధించడాన్ని ప్రగతిశీల శక్తులు నిరసిస్తున్నాయి. పాసిస్టు శక్తులు మాతృదేశానికి తెచ్చిపెట్టిన సిగ్గును చిలీ ప్రజలు తొలగిస్తారు. సమాజ ప్రగతి చక్రాన్ని వెనక్కు మళ్ళించే శక్తులేలేవు. నియంతృత్వం, వలసవాదం వున్న చోటల్లా విముక్తి పోరాటం జరుగుతుంది. దూరక్రమణ వుంటే ప్రతిఘటన వుంటుంది."

"పసందాన్ని మార్చాలని ప్రజాబాహుళ్యం భావిస్తున్నది. వారు అవిరళంగా మార్చివేస్తారు. చిలీ ప్రజలకు వీరోచితమైన మహత్తరమైన పోరాట, నిర్మాణ చరిత్ర వున్నది."

ఘనస్వాగతం

హైదరాబాద్, ఏప్రిల్ 11

శ్రీమతి హార్టే విచ్యా అలెండీ, కుమారి ఇసబెల్లా అలెండీలు యీ రోజు ఉదయం ఇక్కడికివచ్చిన సందర్భంగా ఘనస్వాగతం లభించింది.

శాంతి, సంఘీభావ, ఇక్కడ తదితర సంఘాల నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ, కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీయస్. రాజేశ్వరరెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమ్మారెడ్డి సత్యనారాయణ, యితర కార్యవర్గ సభ్యులు, నగరపార్టీ కార్యదర్శి శ్రీ అమీర్ రావు తదితరులు విమానాశ్రయంలో శ్రీమతి అలెండికి హార్దిక స్వాగతం పలికారు.

విమానాశ్రయానికి హాజరయిన ప్రముఖులలో రాష్ట్ర శాసనసభాధ్యక్షులు శ్రీ నరసారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, ఎ.పి.యస్.ఆర్.టి.సి. వైస్ చైర్మన్ శ్రీ కమాలుద్దీన్, డాక్టర్ పరోక్షవిరెడ్డి, జి.డి. ప్రసాదరావు, శ్రీయస్. రామచంద్రారెడ్డి తదితరులు వున్నారు.

చిలీ విప్లవ శక్తులు వర్ధిల్లాలి అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అనే నినాదాల మధ్య స్వాగతం చెప్పారు.

శ్రీమతి అలెండికి స్వాగతం చెప్పే రెండు పెద్ద వ్యాన్లను యూత్ ఫెడరేషన్, స్టూడెంట్ ఫెడరేషన్, యూత్ కాంగ్రెసు నేషనల్ స్టూడెంట్ యూనియన్‌ల తరపున ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి బ్రిజ్‌రాణి గౌడ్, శ్రీమతి నరాలదేవి, ఇక్కడ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పద్మావతిశాస్త్రి, అమ్మారెడ్డి సత్యనారాయణలు విమానాశ్రయం వద్ద శ్రీమతి అలెండికి స్వాగతంచెప్పి అక్కడ హాజరయిన ప్రముఖులను పరిచయంచేశారు.

హైదరాబాద్‌లో నేడు

అధిక ధరలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సదస్సు 12 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరుగుతుంది. ఈ సదస్సును యూత్ కాంగ్రెసు, అఖిల భారత యువజన సమాఖ్య, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ హైదరాబాద్‌శాఖ, అఖిల విద్యార్థి పరిషత్‌లు నిర్వహిస్తున్నాయి.

హరిజనులకు 2 కోట్లు మంజూరు

విశాఖపట్నం, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాల్లో హరిజనుల, గిరిజనుల స్వయం ఉపాధి పథకాలకుగాను కేంద్ర ప్రభుత్వం రు. 2 కోట్లు మంజూరు చేసింది.

ఈ పథకాల కింద ప్రతి జిల్లాలోను 100 కుటుంబాలు లాభిస్తాయి.

భూములుసుసాగుపరాయపనిచేసే ఆ కుటుంబాలకు యీ పథకంక్రింద అందజేయు అరకాయి. బావులుమరుపూడ ప్రభుత్వ హరిజనులకు గిరిజనులకు అప్పగిస్తారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh)Previous years Questions with Answers and Guides for: Part I, II, Executive Officers & P.W.D. Officers' Tests available. Prospectus free. Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

పెద్దయెత్తున కల్తీమందుల అమ్మకం

లోక్‌సభలో ఆరోగ్యశాఖడిప్యూటీమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలోని కెమిస్టులు, డ్రగ్గిస్టులు పెద్దయెత్తున కల్తీ మందులు అమ్ముతున్నట్లు మందుల కల్తీపై జరిపిన సర్వేలో బయటపడినట్లు భారత వినియోగదారుల కౌన్సిల్ ప్రకటించింది.

నేడు లోక్‌సభలో ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. కిస్కూ ఒక ప్రశ్నకు సమాధానంగా పై సమాచారం అందచేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ సమస్యపై కేంద్రీకరించి, మందుల కల్తి నిరోధానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

డాక్టర్లకు యిచ్చే శాంపుల్స్ డ్రగ్గిస్టులు అమ్ముతున్నట్లు యింతవరకు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని శ్రీ ఎం. ఎం. జోషీకి సమాధానంగా చెప్పారు.

వాణిజ్య వాహనాల ఉత్పత్తికై నిర్ణయం

అమెరికా జనరల్ మోటార్సు భాగస్వామ్యంలో వాణిజ్య వాహనాల ఉత్పత్తి ప్రతిపాదనపై ప్రభుత్వం త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటుందని బారీవరిశ్రమలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దర్‌బీర్‌సింగ్ నేడు లోక్‌సభలో అందచేసిన వ్రాతపూర్వక సమాధానంలో తెలియజేశారు.

టర్బోపెట్రల్ సమస్య

బారత్‌కు 200 మెగావాట్ల టర్బో జనరేటర్ పెట్రల్ అవసరంలేదనీ, అయితే ఐదవ ప్రణాళికలో రెండు పెట్రల్‌కు మాత్రం ఆర్డరు చెయ్యడం జరుగుతుందని సోవియట్ అధికారులకు తెలియజేసినట్లు దర్‌బీర్‌సింగ్ నేడు లోక్‌సభలో ధృవీకరించారు.

ఇరవై లక్షల కిలోవాట్ల ఉత్పత్తి శక్తిగల హువర్ తర్మల్ పవర్ స్టేషన్లు నెలకొల్పేందుకై యంత్రాల పరికరాలను సరఫరా చేసేందుకు ఒక సంయుక్త సమావేశంలో సోవియట్ యూనియన్ సంసిద్ధత తెలియజేసింది.

భారతదేశం పరిస్థితులను పరిశీలించిన తర్వాత, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లోనే 200 మెగావాట్ల టర్బో జనరేటరు పెట్రల్ ఉత్పత్తిచేయగలశక్తి కలదనీ, తద్వారా దేశీయ అవసరాలు తీరగలవనీ భారత్ భావించింది. అందుచేత వాటిని దిగుమతి చేసుకోవలసిన అవసరం లేదని భావించినట్లు మంత్రి తెలిపారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు

గార్షియా సమస్యపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

డిగో గార్షియా దీవిలో సైనిక స్థావరం సమస్యపై లండన్‌లోని భారత హైకమిషన్ అధికారులు బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నారని నేడు లోక్‌సభలో తెలియచేయ బడింది.

రైల్వే కార్మికుల విజయం

సమ్మె విరమణ

విజయవాడ, ఏప్రిల్ 10

అధికారుల నిర్లక్ష్యం పరిణామంగా రైల్వే కార్మికులు మరణించడంతో రైల్వే కార్మికులు ప్రారంభించిన ఆకస్మిక సమ్మె కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ కోట్యం చేసుకొన్న పరిణామంగా విరమింపజేయబడింది.

కలెక్టరు శ్రీ వేణుగోపాల్ కార్మికులు నాయకులతో 6 గంటలపాటు చర్చలు జరిపిన అనంతరం సమ్మె విరమింపజేయబడింది.

కార్మికులు మృతి చెందిన సంఘటనపై రేపు విచారణ జరుపుతామని, తప్పు చేసిన వారిని శిక్షిస్తామని డివిజనల్ మేనేజరు హామీ యిచ్చిన అనంతరం రైల్వే కార్మికులు సమ్మె విరమించారని కలెక్టరుతెలియజేశారు.

నేటి సమ్మెలో పాల్గొన్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోరాదన్న కార్మికుల డిమాండును అంగీకరించడం జరిగిందన్నారు.

ఆశించినవిధంగా బీహార్ మంత్రుల రాజీనామాలు

ఎస్. డి. శర్మ వెలడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఆశించినవిధంగా నేడిహార్ మంత్రులనుండి రాజీనామా పత్రాలు అందాయని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ నేడు కడ్డపి పత్రికా గోష్ఠిలో తెలిపారు

ఎవరి రాజీనామాలను ఆమోదించాలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఇప్పుడు నిర్ణయం చేయాల్సి వుందని ఆయన తెలిపారు

బీహారులో అభివృద్ధిరహితులకు సవాళ్లను ఎదుర్కొనడానికి, కాంగ్రెస్ సంస్థను ఏర్పరచడానికి మంత్రులు రాజీనామా చేశారని అన్నారు.

రాజీనామాల విషయంలో నిర్ణయం చేయడానికి అవసరమైతే కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని పిలవడం జరుగుతుందని, ఈ లోపల ఏమి చేయాలో తాను నిర్ణయించుకోవాల్సి వుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్

అటవీశాఖ

చిత్తూరు తూర్పు అటవీ విభాగము

వేలం నోటీసు

చిత్తూరు తూర్పు అటవీ విభాగమునకు చెందిన రిజర్వు, అన్ రిజర్వు అడవులలోని (పోరంబోకులు తప్ప) తంగేడు చెక్క 1974 77 సంవత్సరము మరియు బాకరాపేట, కార్వేటినగరం రేంజిలలోని రేగు చెక్క మరియు చిత్తూరుతూర్పు అటవీ విభాగమునకు చెందిన ముష్టిగింజలు 1974 - 75 సంవత్సరము 29—4—1974 తేది ఉదయం 11 గంటలకు చిత్తూరు తూర్పు అటవీశాఖాధికారి కార్యాలయములో వేలం వేయబడును.

వేలం నోటీసులు చిత్తూరుజిల్లా తూర్పు అటవీ శాఖాధికారివద్దగాని యీ విభాగమునకు చెందిన రేంజి కార్యాలయములందు గాని పొందవచ్చును.

(సం) డి.యస్. గంగాకేడ్కర్,

జిల్లా అటవీ శాఖాధికారి,

చిత్తూరు తూర్పు విభాగము, చిత్తూరు.

త్రైపాక్షిక ఒప్పందం రద్దుకు బంగ్లా డిమాండు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందాన్ని రద్దుచేయాలని బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహమాన్ డిమాండు చేశారు.

ఈ విషయంలో మూడు దేశాల ఆధినేతలు ప్రదర్శించిన రాజకీయ విజ్ఞత దూరదృష్టి అత్యంత ప్రోత్సాహకరంగా వుందనీ, వాళ్ళిద్దరూ వస్తున్నారని ప్రతినిధి చెప్పారు. ఉపఖండంలోని మూడు దేశాల మధ్య సాధారణ సంబంధాల ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదం చేయగలదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

షేక్ అబ్దుల్లా హర్షం

త్రైపాక్షిక ఒప్పందంవల్ల కాశ్మీర్ నాయకులు షేక్ అబ్దుల్లా హర్షాన్ని వెల్లడించారు.

మూడు దేశాల మధ్య సాధారణ సంబంధాల ఏర్పాటుకు ఎలాంటి అర్థం తీసుకున్నప్పటికీ అది హర్షదాయకమేనని అన్నారు.

జమ్ము-కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులు మీర్జా అఫజల్‌బేగ్ ఒప్పందంపట్ల హర్షాన్ని వెల్లడించారు. ఉప ఖండంలో ఇతర సమస్యల పరిష్కారానికి ఈ ఒప్పందం దోహదం చేయగలదని అన్నారు.

ఇండోనేషియా హర్షం

జకార్తా, ఏప్రిల్ 10

1971 మంది పాక్ యుద్ధ నేరస్తుల సమస్యపై భారత, పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య కుదిరినఒప్పందంవల్ల ఇండోనేషియా హర్షాన్ని వెల్లడించింది.

భారత ఉప ఖండంలో సాధారణ సంబంధాల ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదం చేయగలదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

పాక్ రచయిత రాంధ్వా హర్షం

ఇస్లామాబాద్, ఏప్రిల్ 11

ఉపఖండంలోశాంతి పరస్పర అవగాహన అక్షి ప్రజల ఆకాంక్ష నిర్దిష్ట నిర్ణయరూపం తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని పాక్ రచయిత, నేషనల్ అసెంబ్లీ సభ్యుడయిన అఫ్జల్ రాంధ్వా టాస్ కిచ్చిన ఇంటర్వ్యూలో నిన్న చెప్పాడు

"శాంతి, సోదర సత్సంబంధాలున్నప్పుడే భారత, పాక్, బంగ్లా సామాజికార్థిక అభివృద్ధికి కేంద్రీకరించి కృషి చేయవచ్చునని" అన్నారు.

ఇజ్రాయిల్ ప్రభుత్వ రాజీనామా

త్వరలో ఎన్నికలకు ప్రధాన మంత్రి శ్రీమతి గోల్డామీర్ సిఫారసు

జెరూసలెం, ఏప్రిల్ 10

ఇజ్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ ప్రభుత్వం నేటిరాత్రి రాజీనామా చేసింది.

శ్రీమతి గోల్డామీర్ స్వయంగా పై విషయాన్ని ప్రకటిస్తూ ఇంతకంటే గత్యంతరం లేదని అన్నారు. త్వరలో ఎన్నికలుజరపాలని ఆమె సిఫారసులు చేశారు.

గత అక్టోబరులో జరిగిన వసంతమాసియా యుద్ధం తదనంతర మంత్రివర్గంలో ఏర్పడిన సంక్షోభాన్ని ఆమె ప్రస్తావిస్తూ, "నేను చాలా అలసిపోయానని" అన్నారు.

రాజీనామా నిర్ణయం తిరుగులేనిదని రహస్య సమావేశంలో తన పార్టీ సభ్యులకు శ్రీమతి గోల్డామీర్ తెలియ జేశారు.

రక్షణమంత్రి మోషేదయాన్‌తో తన నిర్ణయానికి ఎలాంటి సంబంధంలేదని ఆమె అన్నారు.

రక్షణ సిబ్బంది వేతనాల సవరణ

కేంద్ర మంత్రివర్గం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రక్షణ సిబ్బంది వేతనాల, అలవెన్సుల సవరణ సమస్యపై రక్షణ మంత్రిత్వశాఖ సవివరమైన పత్రాన్ని రూపొందించింది.

ఆ పత్రాన్ని కేంద్ర మంత్రివర్గం ఎదిరించకుండా అందచేయడం జరిగింది. రక్షణ శాఖ ఉత్పత్తి మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోక్‌సభలో తెలిపారు.

ఆ సమస్యపై అంతిమ నిర్ణయం తీసుకోగానే రక్షణ సిబ్బంది అవసరాలు తీరుతాయని చెప్పారు.

సైన్యపర్ల సమస్యపై కూడా పరిశీలిస్తున్నామనీ, అన్ని అంశాలపైనా త్వరలో నిర్ణయంతీసుకుంటామని శ్రీ శుక్లా తెలిపారు.

బిహార్- ఇరాక్‌ల దౌత్య సంబంధాలు

టెహరాన్, ఏప్రిల్ 10

టెహరాన్, ఇరాక్‌లు దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకున్నట్లు ఇరాన్ వార్తాసంస్థ తెలియజేసింది. 1971 తరువాత రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు అస్తవ్యస్తం యిదే ప్రథమం.

Books From U. S. S. R.

Available Again

Scientific and Technical Books

		Pages	Price
1) Radar Made Easy	M. Razmakhnin	135	1-30
2) The Mystery of the Earth's Mantle	A. Malakhov	230	1-80
3) I am a Physicist	A. Kitaigorodsky	214	1-30
4) Animal Travellers	Igor Akimushkin	375	3-00
5) Sounds and Signs	A. Kondratov	285	2-20
6) Treatment of Rheumatism & Disorders of the Joints	P. G. Tsarfis	308	6-60
7) Electric Arc Welding Practice	L. Shebeko	200	2-50
8) Fundamentals of hear Transfer	M. Mikheyev	376	7-25
9) Higher Mathematics for Beginners and its application to physics	Ya. B. Zeldovich	493	8 00
10) Chemical Technology of Fibrous Materials	E. Sadov & Others	683	10-00

Available with all leading Booksellers
For further particulars please contact

VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA.
VISALAANDHRA BOOK HOUSE,
HYDERABAD.

Arthi
కాస్-ఎస్-పేర్ 2 x 2 వాయిల్స్

Lavanya
కాస్-ఎస్-పేర్ 2 x 2 సెంట్రిక

పుస్తక ప్రచురణలో భారత్‌కు 10 వ స్థానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

1971 వ సంవత్సరంలో ప్రపంచంలో పుస్తకాల ఉత్పత్తిలో భారతదేశం 10 వ స్థానంలో వచ్చినట్లు యునెస్కో సాంవత్సరిక గణాంక సమాచార పుస్తకంలో వెల్లడి చేయబడింది.

ఆ సంవత్సరంలో ప్రపంచం మొత్తం పైన 5 48 వేల కొత్త పుస్తకాలు ప్రచురితమగా, ఒక్క భారతదేశంలోనే 13,514 పుస్తకాలు ప్రచురింపబడ్డాయి

1971 వ సంవత్సరంలో సోవియట్ యూనియన్ 85 487 పుస్తకాలు, అమెరికా 80.487 పుస్తకాలు, వెస్టు జర్మనీ 40 354 పుస్తకాలు ప్రచురించాయి. బ్రిటన్ నార్గవ స్థానంలోను, జపాన్ 9 వ స్థానంలోను, ఫ్రాన్స్ 8 వ స్థానంలోను వచ్చాయి.

1965 - 71 సంవత్సరాల మధ్య ప్రపంచంలో కొత్తగా ప్రచురించిన పుస్తకాల సంఖ్య 285 000 నుండి 5,48 000 అయ్యి అంటే రెట్టింపు పెరిగి ప్రతి 10వక్షం మందికి 106 నుండి 113 వరకు మాత్రమే ఈ పెరుగుదల దామాషావుంది.

చక్కెర రాజ్యం

బరాసా, ఏప్రిల్ 10

బరాసా జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి వచ్చిన 135 మంది రాజ్యాల ప్రతినిధుల కాళ్లు: పెద్దవీ, చిన్నవీ వత్తుతూనూ మధ్యలో ఓ గుర్రంలాంటి కూడా కనిపించింది. అందులోని మనిషి "మాది చక్కెర రాజ్యం" అన్నాడు

"మనమే పెట్టుబడిలో అమెరికాను సాయం చేస్తున్నామని మాట్లాడుకోడాయిదా ఇక్కడ కాస్త రాంఫాన్ చెప్పాడు. అదేమిటి అన్నట్టు ఎంచేత గుర్రం ఇంకోటి "మాకిష్టం - చక్కెర రాజ్యం" అని కాస్త నొంచి.

"ఇక్కడ మీరు అధ్యక్షులూ రాజ్యాలూ, అధ్యక్షులూ నూనె రాజ్యాలూ, పెద్దరాజ్యాలూ, చిన్న రాజ్యాలూ కనిపిస్తాయి ... మాది మాత్రం చక్కెర రాజ్యం, మా పని మనుషుల్లో 93 శాతం చక్కెరే అన్నాడు.

విద్యాపథకాల అమలుకు కొత్త పద్ధతులు : లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

5 వ ప్రణాళికలో నిధుల కేటాయింపు తక్కువగా వుండటంచేత విద్యారంగంలో కార్యక్రమాలను అమలుచేయడంలో కొత్త పద్ధతులను రూపొందించాల్సి వుందని విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

విద్యాసౌకర్యాలపై ఆరేళ్ల క్రితం సమగ్ర దానం చేయాలనీ విద్యా నిధుల్లో కోత విధించడంవల్లనే, ఇప్పటికే నిర్మించబడిన విద్యా పథకాలు ఈ సంవత్సరాంతానికి పూర్తిగా అమలులోకి రాగలవని అన్నారు.

5 వ ప్రణాళికలో విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రాథమిక విద్యా వ్యవస్థలో మార్పులు, ఒకే నిర్దిష్ట విద్యా పద్ధతిని ప్రవేశపెట్టడం, సెకండరీ విద్యార్థులలో వృత్తి విద్య ప్రాతినిధికంగా మార్పు చేయడం ప్రధాన అంశాలుగా పేర్కొన్నారు.

నిధుల కోతవలన అనేక పథకాలను వదులుకోవలసి వచ్చిందని, ప్రాధాన్యతలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

ప్రాథమిక విద్యాప్రాధాన్యతను గురించి పత్రికలు వెల్లడించిన అభిప్రాయాలతో తాను ఏకీభవించాను.

ఆశించిన విధంగా ప్రాథమిక విద్యపై నిధుల తీయాలంపు జరగలేదని, మొదట జాతీయ అభివృద్ధి మండలి ప్రాథమిక విద్యకు రు. 1,100 కోట్లు నిపాదు చేసిందనీ, ఇప్పుడు రు. 743 కోట్లు మాత్రమే కేటాయించబడిందని తెలిపారు.

సెకండరీ కుర్రాళ్లకు, తేలికగా చెందిన విద్యార్థులపై స్కాలర్ షిప్పులు 50 శాతం పెంచబడతాయని, అంతేగాకుండా ఇటీవల వచ్చిన కొన్ని పథకాలు అమలుపరచబడతాయని తెల్పారు.

కేంద్ర విద్యా సలహా సంఘం నిర్దిష్ట పద్ధతిపై యిచ్చిన నివేదికను మహారాష్ట్ర, తమిళనాడులు అమలుపరచాయని తెలిపారు.

పాఠ్యగ్రంథాలను అచ్చువేసే కాగితం కొంత యింకా వుండనేవుందని, ప్రభుత్వం యునెస్కో ఇతర సంస్థలనుండి కొంత మొత్తంలో కాగితం పొందగలిగిందని అన్నారు.

ఈ మొత్తాన్ని పాఠ్యగ్రంథాలను అచ్చువేయడానికి రాష్ట్రాలకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.

బీహార్ స్థితిపై చర్చకు డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

బీహార్ శాసనసభను ప్రోరోగ్ చేయడంపై లోక్‌సభ చర్చించాలని కొంత మంది పతిపక్ష సభ్యులు చేసిన డిమాండ్‌ను స్పీకర్ శ్రీ జి.ఎస్. ఢిల్లాన్ తిరస్కరించారు.

జ్యోతిర్మయీబసు (మార్క్సిస్టు) యస్. యన్. మిశ్రా (సంయుక్త సోషలిస్టు) మధు దండవతే (సోషలిస్టు) వాజ్ పాయ్ (జనసంఘ్) శ్రీ జి. విశ్వనాథన్ (డి. యం. కె) లు యీ సమస్యను ప్రస్తావిస్తూ గవర్నర్ ప్రసంగంలో అభిసంధానలు తెలిపే తీర్మానాన్ని ఆమోదించకుండానే శాసనసభ వాయిదా పడిందని. శాసనసభలో ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందనే విషయాన్ని యీ పటన రుజువు చేస్తోందని అన్నారు. అధికారంలో కొనసాగేందుకు వారికి అధికారం లేదని సభ్యులు అన్నారు

గతంలో పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా, తదితర రాష్ట్రాల శాసనసభలను ప్రోరోగ్ చేసినప్పుడు లోక్‌సభ చర్చించింది కాబట్టి యిప్పుడుకూడా చర్చకుఅవకాశమివ్వాలని కోరారు.

నేడే విడుదల! (ఉదయం ఆటలో)

విజయవాడ : శ్రీకనకదుర్గ A/c
పైజోగి : కళా థియేటర్ A/c
గుంటూరు : రంగమహల్
రాజమండ్రి : జయశ్రీ
పలూరు : సోదరాజ్

లక్ష్మీమూవీస్ గీతా మేరా నామ్ ఈస్ట్‌మన్‌కలర్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్.

ఫైట్స్: టోనీ, సుందరం, గోపాల & మోహన్

మీ కాలాన్ని, ధనాన్ని, సద్వినియోగపరిచే, ఉత్తమ సెక్స్, థ్రిల్స్, సస్పెన్స్, చిత్రం!

పిల్లలు చూడకూడదు FOR ADULTS ONLY A

శ్రీ వెంకటేశ్వర రమణా ఆర్టిజ్

GOPEN

రేడియో

శనివారం ఏప్రిల్ 13

శక 1896 చైత్ర 23

హైదరాబాద్ - ఎ

405.4 మీ. 740 కిలో సై.

6.10 భక్తిరంజని; 7.30 సంగీత సుధ; 7.45 చిత్రసీమ; 1.10 చిత్రసీమ; 2.10 లలిత సంగీతం; 2.30 బాలానందం; 5.30 లలిత సంగీతము; 6.05 మాటా - మంతి; 7.15 ఇట్లా - వారిని; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 ఆంగ్లములో; 9.15 నాటిక; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11.04 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

6.00 సంగీతపాఠం, బులోయం; 6.05 భక్తిరంజని; 6.55 పొలం పనులు; 7.15 సంగీతరంజని. సినియర్లకు; 8.10 పాంచెట్టి; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 వనిత వంటలు; 1 20 చిత్ర తరంగిణి; 1.30 దర్శ సంగీతాలు; 6 20 లలిత సంగీతం; 6.45 కథలు; 7.15 వంట సీనులు; 8.00 యువ వాణి; 8.30 ఆంగ్లములో; 9.15 నాటిక; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము. 11.04 ప్రసార సమాప్తి.

2 వ. వారం

శ్రీ భాస్కర చిత్ర వారి మనుషుల్లో దేవుడు

నిర్మాత ఎ. పుండరీకాక్షయ్య దర్శకత్వం జి.వి. ప్రసాద్

ఆంధ్ర, నైజాం: అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్ లుమెడ: శ్రీబలరామ పిక్చర్స్

ANNAPURNA

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ సమర్పించు భరణి చిత్ర వారి

అడవి దొంగలు

ఈస్ట్‌మన్‌కలర్

పుజా విద్రోహులతో భయంకర మృగాలతో పోరాడిన వీరునిగాథ!

దర్శకత్వం విజయ్

మాటలు-పాటలు అనిశెట్టి

సంగీతం రాజన్-నాగేంద్ర

ఏప్రిల్ 19 విడుదల

శ్రీ విజయశ్రీ విడుదల

5 వ. వారం

గురు శిష్యుల అనుబంధానికి కొంగ్రొత్త రూపకల్పన

కౌముదీ పిక్చర్స్

కోడెనాగు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: యం.యస్. రెడ్డి దర్శకత్వం: కె.యస్. ప్రకాశరావు

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: ఏ. రామకోటిరావు, ముద్రణ: స్వతంత్ర అర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004. R. No. 1138/57.